# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక






సంపుటి : 01 | సంచిక : 93 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | సోమవారం, 02 మార్చి 2026 | పేజీలు : 4


# ప్రమాదాలు ఓ సామాజిక సమస్య

- నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి
- ఆరైవ్.. ఆలైవ్ ఒక ఉద్యమంగా సాగించాలి
- పోలీసు శాఖకు డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాలు

2

'రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా పరిగణించాలి. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి. ఇందు కోసం ప్రతి నెల చివరి వారం ఆరైవ్.. ఆలైవ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి..' అని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఆదివారం జనగామ జిల్లాలో పర్యటించిన ఆయన వెస్ట్ జోన్ పోలీసులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి






## నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్

4 లో





## ఏడో ఆదివారం.. అదే రద్దీ..

- కొమురవెల్లికి పోటెత్తిన భక్తులు

3 లో

## కొమరవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

3 లో



# ప్రమాదాలు ఓ సామాజిక సమస్య

- నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి
- ఆరైవ్.. ఆలైవ్ ఒక ఉద్యమంగా సాగించాలి
- పోలీసు శాఖకు డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాలు

> ‘రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా పరిగణించాలి. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి. ఇందు కోసం ప్రతి నెల చివరి వారం ఆరైవ్.. ఆలైవ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి..’ అని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.





**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఆరైవ్.. ఆలైవ్’ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో ఆదివారం వెస్ట్ జోన్ పోలీస్ సమావేశ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీపీకి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని, గతంలో మాదిరిగా కాకుండా నేరస్తులు ఎక్కడో ఉండి టెక్నాలజీ వినియోగించుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ప్రతి అధికారి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డీప్ ఫేక్, డార్క్ నెట్లపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. ప్రధానంగా స్టేషన్ అధికారులు రికార్డుల నమోదుపై దృష్టి పెట్టాలని, రౌడీ షీటర్లు, అనుమానితులను స్టేషన్ అధికారులు ప్రత్యక్షంగా వెళ్లి తనిఖీ చేయాలని, ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తన స్టేషన్ పరిధిలోని హిస్టరీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై మరింత అవగాహన కల్పించాలని, ఇందు కోసం ప్రతి నెల చివరి వారం ఆరైవ్.. ఆలైవ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే అక్రమంగా ఇసుక, రేషన్ బియ్యం రవాణాపై పోలీసు అధికారులు ఉక్కు పాదం మోపాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి తన ఉద్యోగానికి న్యాయం చేసే విధంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని డీజీపీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, దార కవితతో పాటు ఏఎస్పీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.




## జనగామలో నూతన భరోసా కేంద్రం ప్రారంభం

జనగామ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీకి కమిషనరేట్ అధికారులు పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భవనాన్ని ప్రారంభించారు. కేంద్రంలో బాధిత మహిళలు, బాలికలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన గదులు, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ మహిళలు, బాలికలు లైంగిక వేధింపులు, గృహ హింస వంటి ఘటనలకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన, విశ్వసనీయ వాతావరణంలో సమగ్ర సేవలు అందించేందుకే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కమిషనరేట్, జిల్లా కేంద్రాల్లో భరోసా కేంద్రాల స్థాపన ద్వారా బాధితులకు మానసిక పరామర్శ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, సహాయ నిధి తదితర సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మహిళల భద్రతే భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని డీజీపీ తెలిపారు.

### షీ టీం విభాగం ప్రారంభం

మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు జనగామ పట్టణలో నూతనం షీ టీం ఏర్పాటు చేయడమైందని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. జనగామ జిల్లాలో షీ టీం విభాగాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఈస్ట్, సెంట్రల్ జోన్ డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, ఏఎస్పీ శుభంతో పాటు వెస్ట్ జోన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









# మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

**-మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం కుటుంబ సమేతంగా మల్లికార్జునస్వామిని దర్శించుకని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఆలయంలో పట్నం వేసి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయంలో నిర్మాణం చేపడుతున్న 50 వసతి గదులు, క్యూకాంప్లేక్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, తర్వలోనే వాటిని ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కొమురవెల్లి మల్లన్న బడుగు, బలహీన వర్గాల దేవుడని, రానున్న రోజులలో ప్రణాళిక బద్ధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ, అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించేందకు కృషి



చేస్తానని తెలిపారు. మల్లన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.


**విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి**

సమాజాభివృద్ధి కోసం విద్యావంతులు రాజకీయాల లోకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రతి విషయంలో విమర్శలు చేసిన తప్పులేదని దేశ భవిష్యత్తుకు మూలమైన విద్యపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. విద్యా కమిషన్ ఇచ్చిన నివేదికలో తప్పులు ఉంటే రాజకీయ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వకుండా విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని విద్య కమిషన్ ఇచ్చిన నివేదికను తాను స్వాగతిస్తున్నానని, విద్యార్థి సంఘ నాయకుని స్థాయి నుంచి తాను మంత్రి స్థాయికి ఎదిగానని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా యూనివర్సిటీల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఎంతో మంది ప్రతిభవంతులైన యువకులు రాజకీయలకు దూరం అయిపోయారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, ఆలయ చైర్మన్ గంగం నర్సింహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీలు కొమ్ము నర్సింగరావు, గిరి కొండల్ రెడ్డి, నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, గుండా మహేష్, ఎర్పుల రాజు, బొచ్చు ఎల్లయ్య, సార్ల లింగం, రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడో ఆదివారం.. అదే రద్దీ..

## కొమురవెల్లికి పోటెత్తిన భక్తులు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ ఆదివారానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. స్వామి వారి దర్శనానికి సుమారు 40 వేల భక్తులు తరలివచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శనివారం సాయత్రం నుంచే క్షేత్రానికి భక్తులు చేరుకున్నారు. ఆలయ గదులు, ప్రయవేటు వసతి గదులలో బస చేసిన భక్తులు ఆదివారం వేకువజాము నుంచే మల్లన్న పుష్కరిణి లో స్నానాలు చేసి స్వామి వారి దర్శనానికి వెళ్ళారు. కొంత భక్తులు శ్రీమల్లికార్జునస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, పట్నాలు వేసి, ఒడిబియ్యం పోసి, కేశఖండన, గంగిరేణు చెట్టు వద్ద పట్నాలు వేసి, ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. మరికొంత భక్తులు శ్రీమల్లికార్జున స్వామికి మట్టికుండలలో బోనం తయారు చేసి మల్లికార్జునస్వామితో పాటు మల్లన్న కొండపైన ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి సమర్పించి మొక్కులు సమర్పించారు. అనంతరం రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు, స్వామి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది. భక్తులకు కావల్సిన సౌకర్యాలను ఈవో కృష్ణప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓలు బుద్ధి శ్రీనివాస్, రావుల సుదర్శన్,



సూపర్డెంట్ నీల శేఖర్, ఆలయు ధర్మకర్తల మండలి చైర్మన్ గంగం నరిసింహ్మారెడ్డి, ధర్మకర్తలు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, రావికంటి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది అర్చకులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.



# పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యుల పిల్లలకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ఈ బహుమతులను అందజేశారు. ఎంసెట్ -2025లో ఉత్తీర్ణులై మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. మెడిసిన్, డెంటల్, ఫార్మా-డి కోర్సుల్లో చేరిన వారికి రూ.21,000 చొప్పున, ఇంజనీరింగ్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్, హార్టికల్చర్, నర్సింగ్ విద్యార్థులకు రూ.16,000 చొప్పున మొత్తం 90 మంది విద్యార్థులకు రూ.14,69,000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై డాక్యుమెంటరీ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. 2008లో ప్రారంభమైన ఈ ప్రోత్సాహక పథకం ద్వారా 2008 నుండి 2025 వరకు మొత్తం 1458 మంది విద్యార్థులకు రూ.1,39,22,500 పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం.రాం రెడ్డి, ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య, కార్యవర్గ సభ్యులు ఈర్ల మూగయ్య, కంది రవిందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, బొల్లంపెల్లి కుమారస్వామి, గనెవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంతతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ రమణారెడ్డి మృతి


**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల రిపోర్టర్‌గా 25 సంవత్సరాల పాటు సేవలందించి అనారోగ్యంతో ఆదివారం సీనియర్ రిపోర్టర్ ఎర్రబెల్లి రమణారెడ్డి మృతి చెందారు. నిజాయితీతో నిబద్ధతతో 20 సంవత్సరాలు పాటు పత్రిక రంగంలో పనిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన రమణారెడ్డి మృతి బాధాకరమని ఆయన సేవలు అజరామరమని మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొస్తా..
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్

**కోహెడ, మన చౌరాస్తా :** బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీకి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీని గ్రామ సర్పంచ్ అమూల్య రాజశేఖర్ కు అందజేశారు. 'భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా.. కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే..' అని అన్నారు. విజయనగర్ కాలనీ సర్పంచ్ గా అమూల్య రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలందరికీ సంజయ్ అభినందనలు తెలిపారు.





## ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం
# మాదిగ అమరులకు అంకితం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం దశాబ్దాల పాటు సాగిన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు అర్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్ల వెంకట స్వామి మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు సాగిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటాల్లో అనేక మంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. జాతి అభ్యున్నతి కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగం తరతరాలకు మార్గదర్శకమైందని పేర్కొన్నారు. వర్గీకరణ ద్వారా లభించిన ఫలితాలు భవిష్యత్ తరాలకు అందడం వారి త్యాగాల ఫలితమేనని, జాతి యావత్తు అమరవీరుల ఆశయాలను స్మరిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మధుకర్, పోర్నందుల సురేష్, కొలుమూరి రాజు, మాడుగుల అశోక్, రేణిగుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, తూముల స్వామి, బుగ్గ సుధీర్, తాడూరి చిరంజీవి, మాడుగుల శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడిగా తిరుపతి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాదం తిరుపతి ని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) (MCPIU) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 23, 24 తేదీలలో జోధ్పూర్ నగరంలో జరిగిన జాతీయ స్థాయి ఐక్యత కన్వెన్షన్‌లో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కన్వెన్షన్ రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించబడింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన ఘర్షణలకు దారితీస్తూ రాజకీయ లాభాల కోసం కుట్రలు చేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**